సాక్షి ప్రకాశం

గురువారం । 12 । జనవరి । 2023



చిరువ్యాపారులకు ప్రభుత్వం అండ

జగనన్న తోడు పథకంతో చిరువ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు.

- 8లో..



అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

మండల స్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
29 /18

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వాతావరణంలో తేమ శాతం అధికం.

న్యూస్‌రీల్

శ్రీవారిని దర్శించుకున్న ఒంగోలు ఎంపీ మాగుంట



తిరుమలలో ఒంగోలు ఎంపీ మాగుంట

ఒంగోలు: తిరుమల వేంకటేశ్వరస్వామిని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని భగవంతుడ్ని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.

108 గంగాళాలతో పాయసం నివేదన



మార్కాపురం: ధనుర్మాసం సందర్భంగా వైష్ణవ ఆలయాల్లో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. బుధవారం గుండ్లకమ్మ నది ఒడ్డున ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి, లక్ష్మీ చెన్నకేశవ స్వామివారి ఆలయంలో అమ్మవారికి కూడారై పాశురం విశేష పూజ నిర్వహించారు. గోదాదేవికి 108 గంగాళాలతో పాయసాన్ని నైవేద్యం పెట్టారు. మహిళా వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉభయదాతలుగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఈవో శ్రీనివాసరెడ్డి, తదితరులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



పోటీల్లో పాల్గొన్న బాలబాలికలు

చీమకుర్తి: రాష్ట్ర స్థాయిలో జరగనున్న షూటింగ్ బాల్ పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొనే బాల బాలికల జట్ల ఎంపికను బుధవారం పేర్నమిట్ట జిల్లా పరిషత్ హైస్కూలులో నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అండర్-17, అండర్-21 విభాగాల్లో బాల బాలికలకు వేరు వేరుగా ఈ పోటీలు నిర్వహించారు. శాప్ లీగ్ ఫేజ్-2 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అండర్-17లో ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 29న బాపట్లలోను, అండర్-21లో ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 21న విజయవాడలో రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని పలువురు పీడీలు పాల్గొన్నట్లు హెచ్‌ఎం ప్రమోద తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పీడీలతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఒంగోలు పీటీసీలో మెగా మెడికల్ క్యాంపు

ఒంగోలు: స్థానిక పోలీసు ట్రైనింగ్ కాలేజీలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహించింది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ అధ్యక్షుడు నైనాల రామకృష్ణ మాట్లాడుతూ సమాజానికి సేవచేసే పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించే అవకాశం లభించడం తమ సంస్థ అదృష్టంగా పేర్కొన్నారు. పోలీసులు విధి నిర్వహణలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పీటీసీ ప్రిన్సిపాల్ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ తాము సమాజానికి సేవలు అందిస్తుంటే తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం అన్నారు. వైద్య చికిత్సల అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఎస్పీ కాకుమాను రాజశిఖామణి, పీటీసీ ఎస్పీ దామోదర్, డీఎస్పీ చిరంజీవిలను లయన్స్ సభ్యులు సత్కరించారు.

నడిసంద్రంలో బిగ్ ఫైట్..



జిల్లా అధికారులు, మత్స్యకారులు వెంబడించడంతో ఉడాయిస్తున్న చెన్నై సోనా బోటు

- చెన్నై బోట్లను తరిమికొట్టిన స్థానిక జాలర్లు, అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా వేటకు వచ్చిన 16 సోనా బోట్ల నిలువరింపు
- బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ సినిమాను తలపించేలా వెంటాడి
- మూడు బోట్లలో వెంబడించిన మత్స్యశాఖ అధికారులు, మెరైన్ పోలీసులు
- వలల వదిలి ఉడాయించిన చెన్నై మత్స్యకారులు

చెన్నై మత్స్యకారులు బరితెగించారు. ఎప్పటిలాగే మన సముద్ర తీర ప్రాంతం వైపు చొరబడ్డారు. అక్రమంగా మత్స్య సంపదను దోచుకుపోతున్నారు. పెద్ద పెద్ద బోట్లలో వచ్చి వేటాడటాన్ని మనవాళ్లు గుర్తించారు. సినిమాను తలపించే విధంగా నడిసంద్రంలో చెన్నై సోనాబోట్లను వెంటాడారు. తీరం నుంచి మెరైన్ పోలీసులు, మత్స్యకారులు, మత్స్యశాఖ సిబ్బంది 10 కిలో మీటర్లు సముద్రంలో ప్రయాణించి పెద్ద పెద్ద బోట్లతో నిబంధనలు అతిక్రమించి వేటాడుతున్న 16 బోట్లను వెంబడించి తరిమికొట్టారు. దీంతో వారు తోక ముడిచి వలలను వదిలి ఉడాయించారు. ఈ ఘటన బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొత్తపట్నం తీరంలో చోటుచేసుకుంది.

కొత్తపట్నం: గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని సముద్ర తీరం వెంబడి చెన్నై సోనా బోట్లు నిబంధలకు విరుద్ధంగా వేట సాగిస్తున్నాయి. తీరానికి అతి దగ్గరలో 100 మీటర్ల దూరంలో తమిళనాడు మత్స్యకారులు వేట చేయడం పరిపాటిగా మారింది. వారి బోట్లు 40 అడుగుల ఎత్తులో, మన బోట్లు ఐదు అడుగుల ఎత్తులో ఉండటంతో వారిని స్థానిక మత్స్యకారులు కట్టడి చేయడం కష్టతరంగా మారింది. ఈ విషయాన్ని మత్స్యశాఖ అధికారులు, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అయినా పరిష్కారం కాలేదు.

బాలినేని శ్రీనివాసరెడ్డి చొరవతో..

వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చొరవతో చెన్నై సోనా బోట్లు అదుపు చేశారు. తమిళనాడుకు చెందిన మత్స్యకారులు పెద్ద బోట్లలో తీరానికి దగ్గరగా వచ్చి మా సంపద కొల్లగొడుతున్నారని స్థానిక మత్స్యకారులు గత ఏడాది డిసెంబర్ 30న బాలినేని దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన కె.పల్లెపాలెం తీరానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. నిజాంపట్నంలో సోనా బోటును బాడుగకు తీసుకొచ్చి చెన్నై మత్స్యకారులు వేటాడుతున్న ప్రాంతానికి వెళ్లి భయపెట్టాలని, వారిని అక్కడ వేటాడకుండా చేయాలని, ఆ బోటుకు ఎంత ఖర్చయినా తాను పెట్టుకుంటానని జేడీ ఆవుల చంద్రశేఖరరెడ్డిని ఆదేశించారు.



గత ఏడాది డిసెంబర్ 30న మత్స్యకారులు, అధికారులతో మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి (ఫైల్)

తాజా వివాదం ఇలా..

బాలినేని శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు మత్స్యశాఖ అధికారులు స్పందించారు. నిజాంపట్నం నుంచి సోనా బోటును కొత్తపట్నం తీసుకొచ్చే సమయంలో గుండాయపాలెం వచ్చే సరికి ఇంజన్ చెడిపోయి అక్కడే ఉండిపోయింది. దీంతో మత్స్యకార జేడీ చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మూడు ఫైబర్ బోట్లను సిద్ధం చేసుకున్నారు. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సముద్రంలో గస్తీ తిరిగారు. మత్స్యకారులు, మెరైన్ సిబ్బంది, మత్స్యశాఖ అధికారులు సముద్రంలో 10 కిలో మీటర్ల దూరంలో వేటాడుతున్న చెన్నై సోనా బోట్ల సమీపానికి చేరుకున్నారు. అప్పుడు 16 బోట్లు వేటాడుతున్నాయి. వారి దగ్గరకు వెళ్లే కొద్దీ వారు వలలను వదిలేసి వేగంగా తమ ప్రాంతానికి తిరిగి వెళ్లడం ప్రారంభించారు. వారి వెంటబడి మరో 10 కిలో మీటర్ల దూరం తరిమి కొట్టారు. వారు వదిలి పెట్టి వెళ్లిన వలలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సముద్రంలో బోటు ద్వారా వెళ్లిన వారిలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు సముద్ర తీర మత్స్యకార్మిక యూనియన్ అధ్యక్షుడు గొల్లపోతు నాగార్జున, జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం అధ్యక్షుడు వాయల శ్రీనివాసరావు, కాపులు తంబు వెంకటేశ్వర్లు, సింగోతు వెంకటేశ్వర్లు, సైకం పోతురాజు, సొసైటీ అధ్యక్షుడు గొల్లపోతు పేరయ్య, పెదసింగు వెంకటేశ్వర్లు, కొక్కిలగడ్డ చిన్న లక్ష్మణ, మెరైన్ సీఐ కట్టా శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఏడీ ఉషాకిరణ్, ఎఫ్‌డీవో ఆషా, విలేజి ఫిషరీస్ అసిస్టెంట్లు, సాగర్ మిత్రలు, మెరైన్ పోలీసులు, మత్స్యకార సిబ్బంది ఉన్నారు.

వారానికి ఒక రోజు సముద్రంలో గస్తీ



వారానికి ఒక రోజు సముద్రంలో బోట్ల ద్వారా గస్తీ తిరిగితే చెన్నై బోట్లు మన ప్రాంతానికి రావటానికి భయపడతాయి. మన మత్స్య సంపద కోల్పోము. బాలినేని శ్రీనివాసరెడ్డి చొరవతో మత్స్యకారులకు మంచి జరిగింది. ఆయనకు కృతజ్ఞతలు.

– గొల్లపోతు నాగార్జున, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు మత్స్యకార్మిక యూనియన్ అధ్యక్షుడు

బోట్ల ద్వారా ఎప్పుడూ తరిమికొట్టలేదు



సోనా బోట్లను తరిమి కొట్టండి అని బాలినేని శ్రీనివాసరెడ్డి అధికారులకు మంచి సూచనలు ఇచ్చారు. ఇటువంటి ప్రయత్నం గతంలో ఎప్పుడూ చేయలేదు. ఆయన సొంత నగదు ఇస్తానని భరోసా ఇవ్వటం మత్స్యకారులకు ఎంతో సంతోషంగా ఉంది. ఇదే విధంగా తరచూ బోట్ల ద్వారా సోనా బోట్లను వెంటాడితే స్థానిక మత్స్యకారులకు మేలు జరుగుతుంది.

– వాయల శ్రీనివాసరావు, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు

గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల సమస్యలకు పరిష్కారం

- నష్టపరిహారం రూ.7.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంపు

తాళ్లూరు: గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల సమస్యకు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పరిష్కారం చూపారు. హైవే ఏర్పాటులో పొలాలు కోల్పోతున్న రైతులకు రూ.7.8 లక్షల నష్టపరిహారం వస్తాయని తెలపటంతో ఆందోళన చెందిన రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ స్వయంగా పరిశీలించి నష్టపరిహారం రూ.12 లక్షలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో రైతులు హైవే ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే దర్శిలో బుధవారం తనను కలిసిన రైతులను కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచి వలి తదితరులు పాల్గొన్నారు.

ర్యాగ్ పికర్స్‌కు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ

ఒంగోలు అర్బన్: ఎస్‌సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సహకారంతో ర్యాగ్ పికర్స్ (వీధికలు పోగు చేసుకుని అమ్ముకునేవారు) వీరి జీవనోపాధి పెంచేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌సీ కార్పొరేషన్ లక్ష్మయ్య తెలిపారు. బుధవారం ప్రకాశం భవనంలో శిక్షణ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. దీనిలో అధికారులు మాట్లాడుతూ వీరికి మూడు నెలల పాటు విజయవాడలో శిక్షణ ఇచ్చి నెలకు రూ.2 వేలు చొప్పున రూ.6 వేలు శిక్షణ సమయంలో ఇస్తారన్నారు. అంతేకాకుండా శిక్షణ అనంతరం పలు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. దీనిలో మెప్మా పీడీ రవికుమార్, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, ఏఈఓ నరసింహారావు, ట్రైనర్ సుందర్ రావు, రామకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదరణ ఓర్వలేకనే విమర్శలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత

- విలేకరుల సమావేశంలో మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు: వైఎస్సార్ సీపీకి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కేవలం అస్తిత్వం కోసం టీడీపీ నాయకులు ప్రెస్ మీట్లు పెడుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని నగర మేయర్ గంగాడ సుజాత ఫైర్ అయ్యారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను తూర్పుగోదావరి వాసిని అయినా పాతికేళ్లుగా ప్రకాశం జిల్లాలోనే ఉంటున్నానని, తాను మేయర్‌గా ఉండరాదనేందుకు మీకు అధికారం ఎక్కడుందంటూ ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధమైన హక్కును కాదనేందుకు మీకు ఎవరు అధికారం ఇచ్చారంటూ మండిపడ్డారు. దళిత మహిళనని కూడా చూడకుండా అవాకులు చవాకులు పేలడం ఏం ధర్మమన్నారు. వీరసింహారెడ్డి సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్‌కు స్థలంతోపాటు పర్మిషన్ కూడా బాలినేని ఇప్పించారని, అందుకు బాలకృష్ణ, సినీ డైరెక్టర్ గోపీచంద్.. బాలినేనిని ప్రశంసించడాన్ని తట్టుకోలేక ఆ సినిమాను శ్రీనివాసా థియేటర్‌లో ప్రదర్శన నిలిపివేయించాలని జనార్దన్ యత్నించడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. టీడీపీ హయాంలో బకింగ్‌హామ్ బ్రిడ్జి పనులు 80 శాతం పూర్తయ్యాయంటూ తప్పుడు ప్రచారం చేసుకోవడం మానుకోవాలన్నారు. పేదల పట్టాలను తాకట్టుపెట్టుకుని వారిని పీడించే మదన్ మా గురించి విమర్శించడం హాస్యాస్పదమన్నారు. ఆయనే జనార్దన్ నుంచి డబ్బులు రావాలని, గత్యంతరంలేకనే పార్టీలో ఉంటున్నానంటూ మాట్లాడుతున్నట్లు టీడీపీ వర్గాలే పేర్కొంటున్నాయన్నారు. సినిమా టికెట్లు ఇవ్వకపోతే పార్టీ విడతానని హెచ్చరించిన కొఠారి నాగేశ్వరరావు లాంటి వారు కూడా మాపై విమర్శలు చేయడం సరికాదని, స్థాయి తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. కొత్తపట్నం మండలంలో రంగాయపాలెంలో 33 కేవీ సబ్‌స్టేషన్, త్వరలో రూ.392 కోట్లతో నిర్మించనున్న ఫిషింగ్ హార్బర్, రూ.20 కోట్లతో 133 కేవీ సబ్‌స్టేషన్, రూ.20 కోట్లతో విద్యుత్ లైన్లు, ధ్వంసమైన స్తంభాల పునరుద్ధరణ, జల్‌జీవన్ పథకం కింద రూ.8.30 కోట్లతో ఇంటింటి కుళాయి, అల్లూరు-ఆలూరు సీసీ రోడ్డు, ఈతముక్కల-అలకూరపాడు, పోతురాజు కాలువ ఆధునికీకరణ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిపై అవాకులు, చవాకులు పేలితే సహించేదిలేదన్నారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కటారి శంకర్ మాట్లాడుతూ పార్టీ అనేది పట్టించుకోకుండా బాలకృష్ణ ప్రీరిలీజ్ ఫంక్షన్‌కు అనుమతులు ఇప్పించిన మంచి మనస్సు బాలినేనిదన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గంటా రామానాయుడు మాట్లాడుతూ ఒంగోలు మండలంలో కమ్మ సామాజికవర్గం ఎక్కువని తెలిసినా రైతులు బాగుపడాలంటూ ఉలిచి చెక్‌డ్యామ్ నిర్మించిన ఘనత బాలినేనిదన్నారు. సమావేశంలో కావాటి రవికుమార్, బొమ్మినేని మురళి, ఇనయ్‌తుల్లా, విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఎడ్ల పందేల విజేత కాటంవారిపల్లె



న్యూ కేటగిరీలో విజేతగా నిలిచిన కాటం పెద్దిరెడ్డి ఎడ్ల జత



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

కురిచేడు: రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలో మండలంలోని కాటంవారిపల్లెకు చెందిన కాటం పెద్దిరెడ్డి, కురిచేడు మాజీ సర్పంచ్ పోతిరెడ్డి నాగిరెడ్డి లకు చెందిన ఎద్దులు విజేతగా నిలిచాయి. మండలంలోని పొట్లపాడు గ్రామంలో శ్రీ గుత్తికొండ రామయోగితాత ఆరాధనా ఉత్సవాల సందర్భంగా ఆలయ ధర్మకర్త నుసుం గోవిందరెడ్డి బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో 6 పళ్ల సైజులో 12 జతలు పోటీపడగా పీఎస్ఆర్ఆర్ ఎడ్లజత 5100 అడుగులు లాగి ప్రథమ బహుమతి రూ.40 వేలు కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతి పుచ్చకాయల శివపార్వతి ఎడ్లజత 5075.7 అడుగులు లాగి రూ.30 వేలు, తృతీయ బహుమతి సంతమాగులూరుకు చెందిన వజ్రాల తేజశ్రీరెడ్డి ఎడ్లజత 4525.8 అడుగులు లాగి రూ.25 వేలను కైవసం చేసుకున్నాయి. నాలుగో బహుమతిని తక్కెళ్లపాడుకు చెందిన మోపర్తి నవీన్‌కుమార్ చౌదరి ఎడ్లజత 4500 అడుగులు లాగి రూ.20 వేలు, ఐదో బహుమతిని శావల్యాపురానికి చెందిన ముంద్రు మల్లయ్య బ్రదర్స్ ఎడ్ల జత 4490 అడుగులు లాగి రూ.15 వేలు, ఆరో బహుమతిని బత్తుల చిన్నబ్బాయి ఎడ్లజత 4294 అడుగులు లాగి రూ.12 వేలు. 7వ బహుమతిని ఎర్రబాలెంకు చెందిన హేమంతనాయుడు ఎడ్లజత 1093.10 అడుగులు లాగి రూ.10 వేలు గెలుపొందాయి. 8వ బహుమతిని రెంటచింతల కు చెందిన నెల్లూరి అన్వికాచౌదరి ఎడ్లజత 4032.4 అడుగులు లాగి రూ.7116, 9వ బహుమతిని నరసరావుపేట ఇస్సప్పాలేనికి చెందిన ఇట్టే దుర్గారావు ఎడ్లజత 3900 అడుగులు లాగి రూ.5 వేలు సాధించాయి. అలాగే న్యూ కేటగిరీ విభాగంలో ప్రథమ విజేత గా మండలంలోని కాటంవారిపల్లెకు చెందిన కాటంపెద్ది, పోతిరెడ్డి నాగిరెడ్డిల ఎడ్లజత 4226.2 అడుగులు లాగి ప్రథమ బహుమతి రూ.50 వేలు దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ చేతుల మీదుగా అందుకున్నారు. ద్వితీయ బహుమతిని ఖాజీపురానికి చెందిన వేగినాటి ఓసూరా రెడ్డి ఎడ్ల జత 4204.6 అడుగులు లాగి రూ.40 వేలు కైవసం చేసుకున్నారు. మూడో బహుమతిని చీమకుర్తికి చెందిన జంగా విజయభాస్కరరెడ్డి ఎడ్లజత 4200 అడుగులు లాగి రూ.30 వేలు, 4వ బహుమతిని దర్శి కి చెందిన గానుగపెంట రాజశేఖరరెడ్డి ఎడ్లజత 3810.11 అడుగులు లాగి రూ.25 వేలు, 5వ బహుమతిని ప్రొద్దుటూరుకు చెందిన ద్వార్యాల గురివిరెడ్డి ఎడ్లజత 3364.4 అడుగులు లాగి రూ.20 వేలు, 6వ బహుమతిని వైఎస్సార్ కడపకు చెందిన ఎడ్లజత 3300 అడుగులు లాగి రూ.15 వేలు, 7వ బహుమతిని యర్రగొండపాలేనికి చెందిన నజీర్‌బాషా, సుభానీల ఎడ్లజత 3223.7 అడుగులు లాగి రూ.12 వేలు గెలుపొందాయి. 8వ బహుమతిని బేస్తవారిపేటకు చెందిన గంగూలీ బ్రదర్స్ ఎడ్లజత 2951.6 అడుగులు లాగి రూ.10 వేలు, 9వ బహుమతిని సుంకేసులకు చెందిన ముప్పవాటి శ్రీనివాసులు ఎడ్ల జత 2941.3 అడుగుల లాగి రూ.5 వేలు సాధించాయి. విజేతలకు బహుమతులను దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు నుసుం గోవిందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ అడ్వయిజర్ షేక్.సైదా, ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరరావు, కురిచేడు సొసైటీ ప్రెసిడెంటు మర్రి సుబ్రహ్మణ్యం, ఆవుల వెంకటరెడ్డి, జ్యోతి అంకారావు, పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మారం వెంకట సుబ్బారెడ్డి, ముశికర యోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు రైళ్లు తాత్కాలికంగా రద్దు

- కొన్ని రైళ్లు రెండు, మూడు రోజుల పాటు రద్దు
- విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో ట్రాక్ మరమ్మతుల కారణంగా...

ఒంగోలు సబర్బన్: విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు డివిజన్‌కు చెందిన రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పీఆర్ నంబర్ 168 మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో రైల్వే ట్రాక్ మరమ్మతుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈనెలలో తాత్కాలికంగా రద్దయిన రైళ్ల వివరాలు

ట్రైన్ నంబర్	ఎక్కడ నుంచి ఎక్కడి వరకు	రద్దయిన తేదీలు
07978	విజయవాడ-బిట్రగుంట	11, 12 తేదీల్లో
17237	బిట్రగుంట-చెన్నై సెంట్రల్	12, 13 తేదీల్లో
17238	చెన్నై సెంట్రల్-బిట్రగుంట	12, 13 తేదీల్లో
0797	బిట్రగుంట-విజయవాడ	13, 14 తేదీల్లో
07500	విజయవాడ-గూడూరు	11, 12 తేదీల్లో
07458	గూడూరు-విజయవాడ	12, 13 తేదీల్లో
17267	కాకినాడ పోర్టు-విశాఖపట్నం	12వ తేదీ
17268	విశాఖపట్నం-కాకినాడ పోర్టు	12వ తేదీ
07461	విజయవాడ-ఒంగోలు	12వ తేదీ
07576	ఒంగోలు-విజయవాడ	12వ తేదీ
17258	కాకినాడ పోర్టు-విజయవాడ	12వ తేదీ
17257	విజయవాడ-కాకినాడ పోర్టు	12వ తేదీ

రసవత్తరంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

మద్దిపూడి: మండల కేంద్రమైన మద్దిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. లక్ష్మీనృసింహస్వామి కబడ్డీ టోర్నమెంట్ సీనియర్ విభాగంలో మొత్తం 20 టీమ్‌లు పాల్గొన్నాయి. మంగళవారం రాత్రి రేగలగడ్డ యూత్‌ఫోర్స్-మద్దిపూడి వారియర్స్ టీమ్‌ల మధ్య జరిగిన కబడ్డీ పోటీలో రేగలగడ్డ యూత్‌ఫోర్స్ టీమ్ గెలుపొందింది. అలాగే పాదిలి-పీకేకే స్పోర్ట్స్ క్లబ్ టీమ్‌ల మధ్య జరిగిన పోటీలో పీకేకే స్పోర్ట్స్ క్లబ్ టీమ్ విజయం సాధించింది. హనుమంతునిపాడు టీమ్ నుంచి బై టీమ్‌గా మద్దిపూడి టీమ్ గెలిచింది. బుధవారం గుండ్లసముద్రం-తంగెళ్ల, బొమ్మిరెడ్డిపల్లె ఫ్రెండ్స్ యూత్ టీమ్‌లు తలపడనున్నాయని కమిటీ సభ్యులు ఈదుమూడి శ్రీకాంత్ ఉప్పతోళ్ల పవన్ లింగాల సాయి, కదిరి ప్రవీణ్, బోనుబోయిన నరేంద్ర వేల్పుల వెంకటేష్, గుడిపాటి బ్రహ్మానందం తెలిపారు.

అంతర్ రాష్ట్ర కరాటే ఇన్విటేషన్ చాంపియన్‌షిప్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ

ఒంగోలు: అంతర్‌రాష్ట్ర కరాటే ఇన్విటేషన్ చాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం స్థానిక సిద్ధార్థ కరాటే అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ పోటీలు వచ్చేనెల 26వ తేదీ నుంచి స్థానిక మినీ స్టేడియంలో నిర్వహిస్తారని జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండవ మురళీ కృష్ణ, నల్లూరి మోహన్‌రావు తెలిపారు. సిద్ధార్థ కరాటే అసోసియేషన్ ప్రారంభించి 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి, జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ అశోక్‌బాబు, ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ్ శ్రీనివాసరావు, ప్రతిభ కళాశాలల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, జిల్లా కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు, మండవ సుబ్బారావు, కుర్రా భాస్కరరావు తదితరులు పేర్కొన్నారు.

క్లుప్తంగా

సీఎం సహాయనిధి అందజేత



కోటేశ్వరి కుటుంబసభ్యులకు చెక్కును అందజేస్తున్న మంత్రి సురేష్

పెద్దదోర్నాల: ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లిన నవ వధువు కోటేశ్వరి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ని మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అందజేశారు. మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కార్యక్రమంలో కోటేశ్వరి కుటుంబసభ్యులకు ఎల్‌ఓసీని మంత్రి అందజేశారు. చిన్నదోర్నాలకు చెందిన దంపతులు కోటేశ్వరి, యేసోబులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కోటేశ్వరి కోమాలోకి వెళ్లింది. వీరు నిరుపేదలు కావడంతో వైద్యానికి దిక్కుతోచని స్థితిలో ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. మంత్రి వెంటనే అధికారులతో మాట్లాడి రూ.5 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. కార్యక్రమంలో మంత్రి తనయుడు ఆదిమూలపు విశాల్, పార్టీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, ఎంపీపీ గుమ్మాపద్మజ, జెడ్పీటీసీ లతాబాయి, సర్పంచ్ చిత్తూరి హారిక, వైస్.ఎంపీపీ దర్శనం నాగయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ప్రభుత్వం అండ

● కలెక్టర్ దినేష్‌కుమార్



జగనన్న తోడు చెక్కులు అందజేస్తున్న కలెక్టర్, మేయర్

ఒంగోలు అర్బన్: చిరు వ్యాపారులు, చేతివృత్తులు చేసుకునే వారు వ్యాపారం చేసుకునేందుకు అధిక వడ్డీల బారిన పడకుండా గౌరవంగా జీవించేలా ప్రభుత్వం తోడుగా ఉంటుందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. జగనన్న తోడు పథకంలో భాగంగా అర్హులకు రుణాల పంపిణీ, సకాలంలో వడ్డీలు చెల్లించిన వారికి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రీయింబర్స్‌మెంట్ చేస్తున్న సందర్భంగా బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని లబ్ధిదారులకు బ్యాంకు చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రస్తుతం ఆరో విడతలో 26,888 మందికి రూ.52,23,661 వడ్డీ రీ యింబర్స్‌మెంట్ వర్తించిందన్నారు. వారిలో గ్రామీణ ప్రాంతాల్లో 15,943 మందికి రూ.27,51,708, పట్టణ ప్రాంతాల్లో 10,945 మందికి రూ.24,71,954 చొప్పున ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. అదే విధంగా ప్రస్తుత విడతలో రుణాల రూపంలో జిల్లాలో 18,166 మందికి రూ.18.22 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన జీవనోపాధి పొందాలని కోరారు. సమావేశంలో నగర మేయర్ గంగాడ సుజాత, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, మెప్మా పీడీ రవికుమార్, సచివాలయాల కో ఆర్డినేటర్ ఉషారాణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు



కొండారెడ్డిపల్లిలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

● ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లి సచివాలయ పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. తొలుత సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సచివాలయ సిబ్బంది పనిచేయాలన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి గడప గడపకు పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకొని అధికారులకు చెప్పి పరిష్కరించాలని ఆదేశించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. టీడీపీ హయాంలో సంక్షేమాన్ని గాలికి వదిలేసి జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ నేతలు చెప్పే మాయమాటలను ఎవ్వరూ నమ్మవద్దన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, తహసీల్దార్ ఎస్ హరిబాబు, ఎంపీడీఓ జీవీ కృష్ణారావు, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైఎస్ ఎంపీపీలు రుద్రపాటి శోభ, మండల మహిళా మండల అధ్యక్షులు కస్తాల బేబీ, గ్రామ సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, గురుప్రసాద్, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ క్రీడలతో సంక్రాంతి జరుపుకోవాలి

● ఎస్పీ మలికా గర్గ్



ఎస్పీ మలికా గర్గ్

ఒంగోలు టౌన్: సంప్రదాయ క్రీడలతో సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ మలికా గర్గ్ సూచించారు. చట్ట విరుద్ధమైన కోడి పందేలు, జూదం, గుండాట ఆడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణాలు, గ్రామాలు, శివారు ప్రాంతాల్లో కబడ్డీ, ఖోఖో, బ్యాట్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ లాంటి సంప్రదాయ ఆటలతో నిర్వహించుకోవాలని, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాలతో గడపాలని కోరారు. కోడిపందేలు, పేకాట స్థావరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గ్రామపెద్దలతో సమావేశాలు నిర్వహించి కోడిపందేలు జరగకుండా చూడాలన్నారు. గతంలో కోడిపందేలు, పేకాటల్లో పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ చేయాలన్నారు. కోడి పందేలకు కత్తులు తయారు చేసే వారిని, సరాఫరా చేసే వారిని, పందేలు నిర్వహించుకునేందుకు స్థలాలను ఇచ్చే వారిని గుర్తించి వారిని కూడా బైండోవర్ చేయాన్నారు. కోడి పందేలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కోడిపందేలు, ఇతర జూదాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భైరవకోనలో ఎస్పీ దంపతుల పూజలు



ఎస్పీ దంపతులను సన్మానిస్తున్న ఈఓ, ట్రస్టుబోర్డు చైర్మన్

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన భైరవకోనలో ప్రకాశం, బాపట్ల ఎస్పీలు మలికాగర్గ్, వకుల్‌జిందాల్‌లు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా భైరవకోనకు వచ్చిన వారు అక్కడి జలపాతాన్ని సందర్శించి త్రిముఖ దుర్గాదేవి, భర్గలేశ్వర, నగరేశ్వర, కాలభైరవ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ట్రస్టు బోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి, పూజారులు కంబాలదిన్నె వెంకటనర్సయ్య, పంచాగ్నుల రామమూర్తిశర్మ, సుధాకర్‌శర్మ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ఆలయాల్లో పూజలు చేపట్టారు. భైరవకోన ఆలయ చరిత్ర, ఆలయ ప్రత్యేకత గురించి పూజారి పంచాగ్నుల రామమూర్తి శర్మ వివరించారు. పూజల అనంతరం ఎస్పీ దంపతులను శేష వస్త్రాలతో సన్మానించారు. దర్శి డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి, కనిగిరి, పామూరు సీఐలు బి.పాపారావు, కె.శ్రీనివాసరావు, సీఎస్‌పురం, హనుమంతునిపాడు ఎస్సైలు పి.అనిల్‌కుమార్, జి.కృష్ణపావని ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధిత అధికారులు పక్కాగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. ప్రకాశంభవనంలో కౌమార దశ సాధికారత, బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలపై బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలు పై తరగతులు చదివేలా చైతన్య పరచాలని, లేకుంటే స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో చేరి ఉపాధి పొందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీటి వల్ల బాల్య వివాహాలు నివారించవచ్చన్నారు. బాల్య వివాహాలు జరిగే ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, మెప్మా పీడీ రవికుమార్, బాలల హక్కు కమిషన్ సభ్యురాలు పద్మావతి, డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి, డీసీపీఓ దినేష్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు పండగొచ్చింది..!

● తీరంలో జోరుగా మత్స్య సంపద
● రెండు రోజుల నుంచి భారీగా పడుతున్న కూనాం చేపలు
● టన్ను కూనాం చేపలు రూ.6 లక్షలకు కొనుగోలు

కొత్తపట్నం: మత్స్యకారులకు సంక్రాంతి పండుగ ముందే వచ్చింది. తీరంలో మత్స్య సంపద భారీగా లభ్యమవుతోంది. ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా వలల్లో కూనాం చేపలు భారీగా పడుతున్నాయి. ఒక్కో బోటుకు టన్ను నుంచి 3 టన్నుల వరకు కూనాం చేపలు పడుతున్నాయి. ఒక్కో చేప 15 నుంచి 20 కేజీల వరకు బరువు ఉంటుంది. ప్రస్తుతం టన్ను కూనాం చేపలు రూ.6 లక్షల పై చిలుకే పలుకుతున్నాయి. ఒక్కో చేపే రూ.10 వేలకు పైగా పలుకుతుందని మత్స్యకారులు పేర్కొంటున్నారు. ఈ చేపలు ఎక్కువగా చెన్నై, బెంగళూరు, కేరళ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. వేటకు వెళ్లి నాలుగు బోట్లకు 10 టన్నుల వరకు కూనాం చేపలు పడ్డాయి. వచ్చిన చేపలు వేలం వేసి ఎవరు ఎక్కువకు పాడుకుంటే వారే స్వాధీనం చేసుకొని ఎగుమతి చేస్తారు.



వేలానికి సిద్ధంగా ఉన్న కూనం చేపలు



20 కేజీల బరువున్న కూనాం చేపలు



వలకు పడిన కూనాం చేపలు

భూ రీ సర్వేలో వివాదాల పరిష్కారం



సిబ్బందికి సూచనలు జారీ చేస్తున్న జేసీ అభిషిక్త్ కిషోర్ , పక్కన ఆర్డీవో కిదారి సందీప్

పీసీపల్లి: భూ రీ సర్వేలో భూ వివాదాలు వంద శాతం పరిష్కారమవుతాయని జేసీ అభిషిక్త్ కిషోర్ అన్నారు. మండల పర్యటనకు వచ్చిన జేసీ మండల పరిధిలోని అలవలపాడు సచివాలయాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సిటిజన్ చార్టర్ ప్రకారం పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో భూ రీసర్వేలో మొదట విడతలో 2 వేల గ్రామాలను ఎంచుకున్నారు. ఇందులో భాగంగా మండలంలోని పిచ్చిగుంటపల్లి, గోసిగుండాల గ్రామాల్లో రీసర్వే పూర్తయిందన్నారు. అలాగే 2వ విడతలో మరో 2 వేల గ్రామాలను ఎంచుకున్నారన్నారు. ఇందులో భాగంగా చౌటగోగులపల్లి, ముద్దపాడు గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందని చెప్పారు. దాదాపు 30 శాతం మందికి భూక్లియరెన్స్ పత్రాల అందజేశారన్నారు. పాలేటిపల్లి రిజర్వాయర్ కెనాల్స్ త్వరలో పూర్తవుతాయని, భూసేకరణ పూర్తయిందన్నారు. అనంతరం మినుము రైతులతో సమావేశమయ్యారు. మినుము, పచ్చిశనగ రైతులను ఆదుకోవాలని కోరగా.. అంచనాలను పరిశీలించి ఏ పంట ఎంత మేర నష్టం వాటిల్లిందో పరిశీలించి పరిష్కరిస్తానన్నారు. జేసీ వెంట ఆర్డీవో కిదారి సందీప్, తహసీల్దార్ శ్రీనివాసరావు, వీఆర్‌ఓలు ఉన్నారు.

ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్

నెం.865/2022-23 నుండి 919/2022-23 వరకు, తేది.11.01.2023

			టెండర్ నోటీస్ నెం. 865/2022-23 నుండి 886/2022-23 వరకు	టెండర్ నోటీస్ నెం. 887/2022-23 నుండి 919/2022-23 వరకు
1.	మొత్తం పనుల సంఖ్య	:	22	33
2.	మొత్తం పనుల అంచనా విలువ	:	రు.189.41 లక్షలు	రు.553.95 లక్షలు
3.	'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ఫ్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది	:	12.01.2023 సాయంత్రం 4 గం.నుండి	17.01.2023 సాయంత్రం 4 గం.నుండి
4.	'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ఫ్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది	:	19.01.2023 సాయంత్రం 4 గం.వరకు	31.01.2023 సాయంత్రం 4 గం.వరకు
5.	'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ఫ్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము	:	19.01.2023 సాయంత్రం 4.15 గం.ల వరకు	31.01.2023 సాయంత్రం 4.15 గం.ల వరకు
6.	ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము	:	19.01.2023 సాయంత్రం 4.30 గం.లకు	31.01.2023 సాయంత్రం 4.30 గం.లకు

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599

కమీషనర్,
ఒంగోలు నగరపాలక సంస్థ

BEFORE THE HONORABLE DEBTS RECOVERY TRIBUNAL
Ground & 1st Floors, 31-31-21, Narayan Bhavan, Saibaba Street, Dabagardens: Visakhapatnam-530020

O.A. No.825/2022

Summons under sub section (4) of Section 19 of Act r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (procedure) Rules

Between:

Union Bank of India eAndhra Bank, Sri Bapuji Market Complex Branch, Near Venkateswara Temple, Ongole, Prakasam District, AP-523001, represented by its Senior Branch Manager .... **Applicant Bank**

And

M/s. Lakshmi Manaswini Traders rep by its Proprietor Mr. Pabbisetty Bhanu Kiran, S/o Sri Hari Krishna, D.No 7/68,St. Xaviers School, Kurnool Road, Ongole, Prakasam District, AP-523001 & others ..... **Defendants**

NOTICE TO

Defendant No 1: M/s Lakshmi Manaswini Traders represented by its Proprietor Mr. Pabbisetty Bhanu Kiran, S/o Sri Hari Krishna, D.No 7/68,St. Xaviers School, Kurnool Road, Ongole, Prakasam District, AP-523001.

SUMMONS FOR PUBLICATION IN NEWSPAPER

Whereas, OA No. 825/2022 was listed before the Honorable Presiding Officer/ Registrar on 13.02.2023.

Whereas this Honorable Tribunal is pleased to issue summons/notice on the said application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs 28,58,983-16ps (application along with copies of couements etc annexed) In accordance with sub section 4 of section 19 of the Act, you, the defendants are directed as under i) To show-cause within 30 days on the service of summons as to why relief prayed for should not be granted; ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original application; iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial no 3.A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course business any of the assets over which the security interest is created and/or other assets and properties specified or disclosed under serial no 3 A of the orginal application without the prior approval of the Tribunal; v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 13th February, 2023 at 10.30am failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 10th of January, 2023. Signature of the offficer Authorized to issue Summons

అనధికారికంగా లే అవుట్లు వేస్తే చర్యలు

● జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్
● కనిగిరిలో 119 అనధికార లే అవుట్లు గుర్తింపు
● అనుమతి ఉన్న లే అవుట్లలోనే ప్లాట్లు కొనుగోలు చేయండి



లే అవుట్లను పరిశీలిస్తున్న జేసీ, అధికారులు

కనిగిరి రూరల్: జిల్లాలో ఎక్కడైనా అనధికార లే అవుట్లు వేస్తే సంబంధిత యజమానులతో పాటు ఆ ఏరియాలోని అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ హెచ్చరించారు. పట్టణంలోని పాదిలి రోడ్డులో అనధికార, అక్రమ, ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో వేసిన వెంచర్లను పరిశీలించి తగు చర్యలకు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జేసీ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ పట్టా భూములను కన్వర్షన్ చేయించకుండా, ప్రభుత్వ అనుమతి పొందకుండా వేసిన లే అవుట్లు కనిగిరి ప్రాంతంలో అధికంగా ఉన్నాయన్నారు. పట్టా భూముల్లో లే అవుట్లు వేసే వారు నిబంధనల ప్రకారం ఆ భూమిలో 15 శాతం భూమిని ప్రజల కామన్ అవసరాలకు వదిలిపెట్టి, చట్టప్రకారం అన్ని నిబంధనలు పాటించిన తర్వాత ఒడా (ఒంగోలు డవలప్‌మెంట్ అథారిటీ) ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు. అటువంటి లే అవుట్లలో మాత్రమే భవిష్యత్‌లో ప్రభుత్వం అన్ని రకాల అభివృద్ధి చేస్తోందన్నారు. జిల్లాలోని 38 మండలాల్లోని ప్రజలు ప్రభుత్వ అనుమతి పొందిన లే అవుట్లలో మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేయాలన్నారు. పట్టా భూముల్లో వేసి అనధికార లే అవుట్ల యజమానులకు నోటీసులు ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో వేసిన లే అవుట్లపై చట్టప్రకారం నోటీసులు ఇచ్చి వెనక్కి తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్‌లో ఆ భూములను పేదలకు పట్టాలు ఇస్తామని చెప్పారు. కనిగిరి మున్సిపాలిటీలో 119 అనధికార లే అవుట్లను గుర్తించినట్లు చెప్పారు. త్వరలో రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అన్ని శాఖల అధికారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సందీప్‌కుమార్, తహసీల్దార్ యు పుల్లారావు, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీడీఓ మల్లికార్జునరావు, ఒడా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జేసీ బీకేవీ రోడ్డు నిర్మాణంపై సబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

● కేటాయించిన పనులన్నీ సక్రమంగా నిర్వహించాలి
● కలెక్టర్ దినేష్‌కుమార్





వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, హాజరైన అధికారులు

ఒంగోలు అర్బన్: మండల స్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, స్పందనలో వచ్చే ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో కచ్చితత్వంతో పరిష్కరించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. ప్రకాశం భవనం నుంచి మండల అధికారులతో బుధవారం వీడియో సమావేశంనిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వంపై, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై నమ్మకం కలిగి సంతృప్తిగా ఉండేలా పనిచేయాలన్నారు. సచివాలయాల్లో క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతాయనే విధంగా ప్రజలకు తెలియచేయాలన్నారు. స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ స్పందన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ సేవలన్నీ మీ సేవా కేంద్రాల ద్వారా కాకుండా సచివాలయాల ద్వారా జరిగేలా చూడాలన్నారు. సచివాలయాల సిబ్బంది ఉదయం, సాయంత్రం కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ఈకేవైసీని త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో జరిగే ప్రతి వివాహాన్ని మహిళా పోలీసులు తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలన్నారు. కల్యాణమస్తు పథకానికి సంబంధించి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. వైఎస్సార్ బీమా పథకం లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. జగనన్న తోడు పథకంలో మంజూరైన రుణాలను లబ్ధిదారులకు అందించడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే అర్జీలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లాప్ మిత్ర జీతాలను చెల్లించాలని అధికారులను ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో సీపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ పేరయ్య, డీఈఓ విజయభాస్కర్, సచివాలయాల ఇన్‌చార్జి ఉషారాణి, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, మెప్మా పీడీ రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

నవోదయ / సైనిక్ కోచింగ్

■సాయి విజ్ఞాన్ నవోదయ & సైనిక్ అకాడమి దర్శి & దొనకొండ, ఏప్రిల్ 29వ తేదిన జరిగే నవోదయ ప్రవేశ పరీక్షకు ఉత్తమ శిక్షణ. 33సం॥లు అనుభవంగల ఫ్యాకల్టీచే నడుపబడుచున్న సంస్థ. అడ్మిషన్స్ జరుగుచున్నవి. హాస్టల్ వసతి కలదు ✆ 70931 31321, 93987 17311 [O-786185]

Real Estate

PLOTS / FLAT FOR SALE

■ ఒంగోలు రాజీవ్‌నగర్ DBKR అపార్ట్‌మెంట్‌లో 1370 Sqft. 2 బెడ్ రూం ఫ్లాట్ ప్లింట్ + కామన్ ఏరియా + కార్ పార్కింగ్ గలది అమ్మబడును. సంప్ర॥ ✆ 94401 83078 [O-771745]

Services

BUSINESS OFFER

■ పేపర్ ప్లేట్ & LED యంత్రాలను వ్యవస్థాపించి, ప్రతి నెల ఎక్కువ ఆదాయాన్ని సంపాదించండి. ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 7217656207, 9717434570 [HA-19385]

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సం॥ ✆ 96590 57777. [O-786191]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786658]

■సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్.ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) [B-798]

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2285]

Wanted

■ఒంగోలులో మా రెస్టారెంట్ నందు పనిచేయుటకు దోసె, ఇడ్లీ తయారీకి లేడీ / జంట్ మాస్టర్లు & టిఫిన్ మాస్టర్లు, టీమాస్టర్, లేడీ క్యాషియర్ కావలెను. ✆ 96660 47473, 99857 08883 [O-786951]

■చీమకుర్తి, గుళ్ళాపల్లి గ్రోత్‌సెంటర్‌లో పనిచేయడానికి సెక్యూరిటిగార్డ్స్, సెక్యూరిటి ఆఫీసర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూమ్ & డ్యూటీలో ఉచిత భోజనం కలదు. ✆ 94932 18899 [O-771750]

■చీమకుర్తి నందు గల ప్రముఖ గ్రానైట్ క్వారీ, పబ్లిక్ ఫ్యాక్టరీల నందు పనిచేయుటకు తగిన అర్హత కల్గిన సెక్యూరిటిగార్డ్స్ కావలెను. ✆ 84648 05330, 88976 88871 [O-771749]

■A1- పెస్ట్ కంట్రోల్, ఒంగోలు నందు పనిచేయుటకు 10th / ఇంటర్, P/F, 25 సం॥లోపు యువతి యువకులు కావలెను. జీ॥ 10 to 15 వేలు. ఫ్రీ భోజనం, ఫ్రీరూం. ✆ 76618 13989, 84648 63989 [O-771748]

■ఆలూరి నర్సింగ్‌కాలేజీ నందు క్రింద స్టాఫ్ కావలెను. ట్యూటర్స్ Q: M.Sc / B.Sc నర్సింగ్ వార్డెన్స్, Q: ఇంటర్ కావలెను. ఉచిత నివాస వసతి కలదు. నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. అడ్రస్ : రామనగర్ 8వ లైను, ఒంగోలు. సెల్ : ✆ 92464 64452, 78933 96425 [OA-697]

■ప్రముఖ ఎలక్ట్రికల్ కంపెనీకి ఒంగోలు, మార్కాపురం, చీరాల, నాయుడుపేట, గూడూరులకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తిగల వారు సం॥ ✆ 77991 11188 [O-786186]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776023]

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762